చంద్రయాన్-3 చారిత్రాత్మకం



ఇస్రో రూపంలో కూర్చున్న కౌకుంట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: చంద్రయాన్-3 విజయవంతం కావడంపై పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు సంబరాలు చేసుకున్నారు. జిల్లాలోని పలు విద్యా సంస్థల్లో విద్యార్థులు చంద్రయాన్-3ని బుధవారం సాయంత్రం టీవీల్లో వీక్షించారు. పలువులు మాట్లాడుతూ మన శాస్త్రవేత్తలు పట్టువదలని 'విక్రమా'ర్కులంటూ ప్రశంసించారు.

- యన్మన్‌గండ్లలో మాట్లాడుతూ చంద్రయాన్-3 భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిందని ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. చంద్రయాన్ విజయవంతంపై స్పందిస్తూ ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. మరిన్ని ప్రయోగాలు చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.
- జిల్లా కేంద్రంలోని వాగ్దేవీ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గీతాదేవి, నీట్ అకాడమీ ఇన్‌చార్జ్ పావని, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతినందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- రాంరెడ్డి గూడెం ఎస్సీ గురుకులలో డీఈఓ రవీందర్‌తో పాటు విద్యార్థులు చంద్రయాన్-3 వీక్షించారు. ప్రిన్సిపాల్ శ్రీవాణి, సీఎంఓ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
- చంద్రయాన్-3 విజయవంతం అయిన నేపథ్యంలో పాలమూరు బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తెలంగాణ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి పాండురంగారెడ్డి, నారాయణయాదవ్, బాలరాజు,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జేపీఎన్‌సీ కళాశాలలో విద్యార్థులు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, హెచ్‌ఓడీలు హర్షం వ్యక్తం చేశారు.
- పాలమూరు యూనివర్సిటీలో చంద్రయాన్-3 ల్యాండింగ్‌ను వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజ, అధ్యాపకులు మధుసూదన్‌రెడ్డి, పిండి పవన్‌కుమార్ తదితరులు వీక్షించారు. విజయవంతం కావడంపై ఆనందం వ్యక్తం చేశారు.
- జడ్చర్లలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సంబరాలు చేసుకున్నారు. మూసాపేట మండల కేంద్రంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు బోయకృష్ణ ఆధ్వర్యంలో యువకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నచింతకుంట మండలం అప్పంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు చంద్రయాన్-3 విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు.
- కౌకుంట్ల మండల కేంద్రంలోని పోలైట్ మోడల్ పాఠశాల విద్యార్థులు అవిజ్ఞ మంత్రాన్ని జపించారు. సిబ్బంది పాల్గొన్నారు.



అప్పంపల్లి ప్రాథమిక పాఠశాలలో..



జేపీఎన్‌సీ ఇంజనీరింగ్ కళాశాలలో సంబరాలు



మూసాపేటలో జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న నాయకులు



జడ్చర్లలో ..



జిల్లా కేంద్రంలో ప్రత్యక్ష ప్రసారం చూస్తున్న విద్యార్థులు



తెలంగాణ చౌరస్తాలో..

క్లుప్తంగా

నేడు సన్నాహక సభ

మహమ్మదాబాద్: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ సభ ఈనెల 26న చేవెళ్లలో ఉంటుందని మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. అందులో భాగంగా గురువారం పరిగిలో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యకర్తలు, నాయకులు భారీగా హాజరు కావాలని కోరారు.

ఓటరు జాబితాలో నమోదుకు అవకాశం

గండీడ్: ఓటరు జాబితాలో కొత్తవారి పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తహసీల్దార్ నాగలక్ష్మి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్‌ఓలకు అవగాహన కల్పించారు. బీఎల్‌ఓలు పంచాయతీల్లో ఓటరు లిస్టులను ఉంచి గ్రామస్తులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం కొండారెడ్డిపల్లిలో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త మార్గదర్శకాల ప్రకారం తీర్మానం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : జిల్లా మహిళా సమాఖ్యకు సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం కొన్ని మార్పులు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు రజిత తెలిపారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మార్పులు చేయాలని తీర్మానం చేసినట్లు వివరించారు. సెప్టెంబర్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యదర్శి సుమతి, కోశాధికారి షబానబేగం, ఐబీ డీపీఎం నాగమల్లిక, బీఎల్ డీపీఎం సలోమి తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు అందజేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లాలో ఇప్పటికీ రైతుబంధు అందని వారు చాలామంది ఉన్నారని.. వారందరికీ వెంటనే అందజేయాలని టీపీఎఫ్ జిల్లా సమన్వయ కర్త బిచ్చారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరారు.

ఆర్థికసాయం

చిన్నచింతకుంట: మండల కేంద్రానికి చెందిన బీజేపీ కార్యకర్త బండమీది తిరుతయ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ బుధవారం రూ. 20 వేలను జిల్లా ప్రధానకార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ కుర్వరమేష్‌ల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. నాయకులు శ్రీకృష్ణ, మహేష్‌యాదవ్, విష్ణు ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



చిన్నచింతకుంట: అల్లిపూరం గ్రామానికి చెందిన అన్నమయ్య మూడునెలల క్రితం సెల్‌ఫోన్‌ను ఆటోలో పోగొట్టుకోగా పోలీసులు సాంకేతికత ద్వారా గుర్తించారు. ఈ మేరకు బుధవారం బాధితుడికి ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో అందజేశారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జైలుశిక్ష

అడ్డాకుల: మద్యం మత్తులో వాహనాన్ని నడిపిన వ్యక్తికి కోర్టు జైలుశిక్ష, జరిమానా విధించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన నీలయ్య ఇటీవల పట్టుబడినట్లు వివరించారు. బుధవారం కోర్టులో హాజరుపరిచామన్నారు. అతడికి ఒకరోజు జైలుశిక్ష, రూ.2500 జరిమానా విధించినట్లు వివరించారు.

జాబ్‌మేళాను వినియోగించుకోవాలి



హన్వాడ: జిల్లాకేంద్రంలో వచ్చే నెల 2న నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాల్‌రాజు కోరారు. బుధవారం మండలకేంద్రంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా రైతుబంధు డైరెక్టర్ రమణారెడ్డి, మండల అధ్యక్షుడు రాజుయాదవ్, కోఆప్షన్ మన్నన్, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



భూత్పూర్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరారు. భూత్పూర్ మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ హర్యానాయక్, చెన్నకేశవ్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 80 పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాయకులు తదితరులు ఉన్నారు.

అడ్డాకుల: గుడిబండకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాచూర్ రాజశేఖర్‌రెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల నాయకులు తదితరులు ఉన్నారు.

పోటాపోటీగా దరఖాస్తులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయడం కోసం పోటాపోటీగా గాంధీభవన్‌లో దరఖాస్తు చేస్తున్నారు.

- మహబూబ్‌నగర్ నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ బుధవారం దరఖాస్తు అందజేశారు. టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ పాల్గొన్నారు.
- నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు.
- దేవరకద్ర నుంచి ఇప్పటికే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ దరఖాస్తు అందజేయగా.. బుధవారం టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ ప్రశాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అరవింద్‌రెడ్డి దరఖాస్తులు అందజేశారు.
- జడ్చర్ల నుంచి కారుకొండకి చెందిన డీసీసీ ప్రధానకార్యదర్శి బంగ్లారవి దరఖాస్తు చేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి, మల్లురవిని కలిశారు. నాయకులు రమేష్, నర్సింహులు, పెంటయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



దరఖాస్తు అందజేస్తున్న సంజీవ్ ముదిరాజ్

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



జడ్చర్లలో అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



దేవరకద్రలో..

జడ్చర్ల: సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో విఫలమయ్యారని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయం ముట్టడి కొంత ఉద్రిక్తతకు దారితీసింది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరగా స్థానిక సీఐ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీజేపీ నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. క్యాంపు కార్యాలయానికి చేరుకోక ముందే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని డీసీఎంలో స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షులు నాగరాజు, వార్డు కౌన్సిలర్ రాజు, బాలత్రిపుర సుందరి, అనంత్ కిషన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న బీజేపీ నాయకులను జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మేంద్రచారీ పరామర్శించారు. శాంతియుతంగా నిరసన చేపట్టిన తమ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం తగదని అన్నారు.

దేవరకద్ర: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి వెళ్లిన దేవరకద్ర బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. మండల కమిటీ అధ్యక్షులు అంజన్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, నాయకులు జగన్నాథ్‌రెడ్డి, దేవన్న, బాలరాజు, శేఖర్‌రెడ్డి, రాము, కృష్ణయ్య ఉన్నారు.

ఆటో బోల్తా: రెవెన్యూ సిబ్బందికి గాయాలు

దేవరకద్ర రూరల్: అదుపుతప్పి ఆటోబోల్తాపడిన ఘటనలో రెవెన్యూ సిబ్బందికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం... కౌకుంట్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐలుగా విధులు నిర్వర్తిస్తున్న రాజన్న, ప్రభాకర్, యాదయ్య విధులు ముగించుకొని ఆటోలో బుధవారం దేవరకద్రకు బయలుదేరాలు. ఈ క్రమంలో మార్గమధ్యంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఘటనలో ముగ్గురికి గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఎమ్మెల్యేకు సన్మానం



మిడ్జిల్: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మరోసారి పోటీచేయడానికి అవకాశం రావడంపై బుధవారం మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆయనను కలిసి సన్మానించారు. ఎంపీపీ సుదర్శన్, నాయకులు బాల్‌రెడ్డి, బాలు, పాండు, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనువాస్‌రెడ్డి, శ్రీనువాసులు, జంగారెడ్డి, జైపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన పలువురు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్ష్యంలో బీఆర్ఎస్ లో చేరారు. వెంకటేష్, శ్రీనువాసులు ఉన్నారు.

బాలానగర్: మండలానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గణేష్‌గౌడ్, ప్రేమ్, అనిల్, శేఖర్, సత్యం తదితరులు ఉన్నారు.

ఘనంగా తులసీదాస్ జయంతి

జడ్చర్ల టౌన్: బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం తులసీదాస్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పూలమాలలు వేశారు. భారతీయ సాహిత్యంలో ఆయన భూమిక చాలా గొప్పదని విద్యార్థులకు వివరించారు. వాల్మీకి తరువాత అంతటి గొప్ప కవి అని, ఆయన రాసిన శ్రీరామ చరిత మానస్ భారతీయ సామాజిక వ్యవస్థలో సమన్వయ వాదాన్ని చాటి చెప్పిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.రమాదేవి, నాగరాజు, వెంకట్‌రెడ్డి, శంకర్, మాధవి పాల్గొన్నారు.



వేడుకలు నిర్వహిస్తున్న అధ్యాపకులు

రిలేదీక్షలకు మద్దతుగా విద్యార్థులు



కోయిలకొండ: గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలో మద్దతుగా బుధవారం గార్లపహాడ్, అభంగపట్నం గ్రామాలకు చెందిన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. జేఏసీ కన్వీనర్ రామునాయక్, వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గార్లపహాడ్‌ను మాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

రికార్డుల పరిశీలన

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ నరసింహ బుధవారం సందర్శించారు. రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. పోలీస్‌సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. డీఎస్పీ మహేష్, రమణారెడ్డి, సీఐ స్వామి, ఎస్ఐ విజయ్‌భాస్కర్ తదితరులు ఉన్నారు.



నూతనకార్యవర్గ ప్రమాణ స్వీకారం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని శ్రీద్వారకామాయి బాబా మందిరం నూతన కార్యవర్గ ప్రమాణా స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శాశ్వత ట్రస్ట్ చైర్మన్ లయన్ లక్ష్మీనారాయణ ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణా స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడిగా అశోక్‌కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా రవీందర్, కార్యదర్శి గోవర్ధన్ ఆచారి, కోశాధికారిగా ఎం.రాములు, ట్రస్ట్ సభ్యులుగా చంద్రకాంత్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, మృత్యుంజయ, శ్రీహరిలు ప్రమాణా స్వీకారం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబ్‌నగర్ సభ్యులు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా చౌడేశ్వరి బోనాలు



చౌడమ్మ బోనాల కార్యక్రమంలో ఎద్దుల బండిపై ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



వీరన్నపల్లిలో..



యన్మన్‌గండ్లలో బోనాల ఊరేగింపు

నవాబుపేట: యన్మన్‌గండ్లలో చౌడేశ్వరీమాత బోనాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు ఎద్దులబండిపై ఎక్కి ఊరేగింపులో మరింత ఉత్సాహం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామదేవతల ఉత్సవాలను గత ప్రభుత్వాలు విస్మరించాయని అన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ వాటి ఖ్యాతిని పెంచేందుకు కృషిచేశారని కొనియాడారు. ఆయన ముందు చూపుతోనే అభివృద్ధి సాధ్యమైందని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీల జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, రైతు బంధు చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, సర్పంచ్‌లు జయమ్మ పాల్గొన్నారు.

బాలానగర్: మండల కేంద్రంతోపాటు వీరన్నపల్లి, మోతీఘణాపూర్, గంగధారిపల్లి గ్రామాల్లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. బాలానగర్ భవానీమాతకు సర్పంచ్ విజయలక్ష్మి రూ.30 వేల ఆభరణాలు సమర్పించారు.

వాసవీమాతకు 108 కలశాలతో అభిషేకం



దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం 108 కలశాలతో ఊరేగింపు వైభవంగా చేపట్టారు. అమ్మవారికి కలశజలంతో పాటు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అదేవిధంగా సామూహిక కుంకుమార్చన, లలితా సహస్ర పారాయణం చేపట్టారు. భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్య, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల, ఆర్యవైశ్య ప్రతినిధులు చంద్రశేఖర్, హరికాంత్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



భూత్పూర్: దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణ అమలు అవుతున్నాయని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కర్వెనలో నూతనంగా పంచాయతీ భవనం, రాందాస్ తండాలో పాఠశాల అదనపు గదులను ప్రారంభించారు. అదేవిధంగా ఎల్కిచర్లలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, రావులపల్లిలో చెక్‌డ్యాం నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అవేవిధంగా వివిధ గ్రామాలకు చెందిన 92 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ మరోసారి పోటీచేసేందుకు తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు మళ్లీ ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ నరేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్



బాలానగర్: బోడగుట్ట తండా, నేలబండ తండా, పలుగుమీది తండా, పెద్దాయపల్లి గ్రామాల్లో జిల్లా ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ యాదయ్య బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పల్లె క్రీడా ప్రాంగణాలను, ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. జీపీఎస్‌ల పనితీరుపై ఆరా తీసేందుకే గ్రామాలను సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. డీఎఫ్ఓ, డీపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కృష్ణారావు తదితరులు ఉన్నారు.